ప్రశాంతంగా కోర్టుల బార్ ఎన్నికలు

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, ఏప్రిల్ 5 : నాంపల్లి కోర్టుల బార్ అసోసియేషన్‌కు శుక్రవారం జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 10 నుంచి సాయంత్రం 4.30 వరకు పోలింగ్ జరిగింది. కోశాధికారిగా రవీందర్‌నాయక్ , యువ ప్రధాన కార్యదర్శిగా రమణగౌడ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రమణగౌడ్ మాట్లాడుతూ.. నాంపల్లి కోర్టుల బార్ అసోసియేషన్ అభివృద్ధికి పాటుపడుతానని అన్నారు. ఓట్లు వేసి తనను గెలిపించినందుకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మహిళా న్యాయవాదులకోసం ప్రత్యేక చర్యలు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందిచనున్నట్లు తెలిపారు. ప్రధాన కార్యదర్శి పదవికి నెలకొన్న తీవ్ర పోటీ మధ్య 86 ఓట్ల తేడాతో గెలిచినట్లు తెలిపారు. అధ్యక్ష స్థానానికి జరిగిన ఎన్నికలో రవికిశోర్ మూడువందలకు పైగా ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఉపాధ్యక్షుడుగా చంద్రమోహన్, రవీందర్ గెలిచారు. లైబ్రేరియన్ సెక్రెటరీగా మహిళా అభ్యర్థి ప్రవంతి అధిక మెజార్టీతో విజయం సాధించారు. ఎనిమిది మంది ఎగ్జిక్యూటివ్ సభ్యులను విజేతలుగా ప్రకటించారు. సికింద్రాబాద్, రంగారెడ్డి, సిటీ సివిల్ కోర్టులతో పాటు తెలంగాణ హైకోర్టుకు చెందిన న్యాయవాదులు బరిలో నిలిచిన అభ్యర్థులకు మద్దతు ప్రకటించడంతో నాంపల్లి కోర్టుల ప్రాంగణం కోలాహలంగా మారింది. ఈ నెల 11న రంగారెడ్డి జిల్లా కోర్టుల బార్ అసోసియేషన్ ఎన్నికలు ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4.30వరకు జరుగనుంది.

రోడ్ల నిర్మాణం చేపట్టాలని వినతి

మేయర్ విజయలక్ష్మికి వినతిపత్రం ఇస్తున్న మమత సంతోష్‌గుప్తా

అబిడ్స్, ఏప్రిల్ 5 : గన్‌ఫౌండ్రీ డివిజన్‌లోని పలు ప్రాంతాలలో నూతన సీసీ రోడ్ల నిర్మాణం కోసం నిధులు విడుదల చే యాలని జీహెచ్‌ఎం సీ మేయర్ గద్వాల వి జయలక్ష్మిని గన్ ఫౌం డ్రీ డివిజన్ మా జీ కార్పొరేటర్ మమత సంతోష్ గుప్తా కోరారు. ఈ మేరకు ఆమెను కలిసి వినతిపత్రం సమర్పించారు. నూతన రహదారులను నిర్మించేందుకు అవసరమైన నిధులను విడుదల చేయాలని వారు మేయర్‌కు విజ్ఞప్తి చేశారు. ఇందుకు ఆమె సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కార్వాన్ ఎమ్మెల్యే మహమ్మద్ కౌసర్ మొయినుద్దీన్ అన్నారు. శనివారం టోలిచౌకి ఎమ్మెల్యే కార్యాలయం వద్ద కార్వాన్ కు చెందిన లబ్ధిదారుడికి సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును అందజేశారు.

– మెహిదీపట్నం, ఏప్రిల్ 5

ఆపదలో ఉన్న ప్రజలను ఆదుకుంటాం



సంజయ్‌గాంధీనగర్‌బస్తీ వాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

● ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట/ కాచిగూడ, ఏప్రిల్ 5: నల్లకుంట డివిజన్ మయూరి లేన్, స్టీట్ నంబర్ నాలుగులో రూ. 22 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేస్తున్న డ్రైనేజీ పైప్‌లైన్ పనులను డివిజన్ కార్పొరేటర్ అమృత తో కలిసి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబర్ పేట నియోజకవర్గం లోని అన్ని ప్రాంతాలలో ఇప్పటికే డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించినట్లు తెలిపారు. ఆరు సంవత్సరాలలో నియోజకవర్గంలోని కాచిగూడ, నల్లకుంట తదితర డివిజన్‌లలోని బస్తీలు, కాలనీలలో అవసరమైన అన్ని ప్రాంతాలలో నూతన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అలాగే మంచి నీటి పైప్ లైన్ వ్యవస్థను కూడా ఆధునీకరించడం జరిగిందని అన్నారు. పార్కులను సుందరీకరించడం, వరద నీటి పైప్‌లైన్‌లను కూడా మార్చినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మయూరి సాంస్కృతిక సమాఖ్య ప్రతినిధులు బి. ప్రమోద్‌కుమార్, పి. పరిమళ్‌రావు, ఎస్. రామ్‌జగదీశ్, ఆర్. రామ్మోహన్, ఎస్. రాఘవేంద్ర, ఎస్. శ్రీకాంత్, జేపీ వరదరాజు, బీజేపీ నాయకులు మధుసూదన్ యాదవ్, ప్రశాంత్ జోషి, కే లక్ష్మణ్, కేజే బాబు, కిశోర్‌కుమార్, మధు పాల్గొన్నారు.

డ్రైనేజీ పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

ఆపదలో ఉన్న నియోజకవర్గ ప్రజలను ఆదుకుంటానని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. ఇటీవల గోల్నాక డివిజన్‌లోని సంజయ్‌గాంధీనగర్‌లో ప్రమాదవశాత్తు క్వాటర్స్‌కు చెందిన మేట్టు కూలి కింద పడటంతో రేకులు విరిగిపోయాయి. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శనివారం ఆ బస్తీలో పర్యటించి క్వాటర్స్‌ను పరిశీలించి, మాట్లాడుతూ.. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే సంజయ్ గాంధీనగర్ క్వాటర్స్ శిథిలావస్థకు చేరుకున్నాయని అన్నారు. బస్తీ ప్రజలకు ఎల్లవేళలా సహాయ, సహకారాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇక్కడ ఉన్న 54 క్వాటర్స్‌కు న సొంత ఖర్చుతో మరమ్మతులు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఆపదలో ఉన్నప్పుడు ఆదుకున్న దేవుడు ఎమ్మెల్యే అని బస్తీ ప్రజలు పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారులతో బస్తీ ప్రజలకు తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ నాయకులు బుచ్చి రెడ్డి, పి.సంతోష్ పాల్గొన్నారు.

చార్మినార్‌కు మరమ్మతులు చేయిస్తాం

చార్మినార్, ఏప్రిల్ 5: చార్మినార్ కట్టడానికి త్వరలోనే మరమ్మతులు నిర్వహిస్తామని చార్మినార్ కన్జర్వేటర్ రాజేశ్వరి తెలిపారు. గురువారం కురిసిన భారీ వర్షానికి చార్మినార్ ఆగ్నేయం వైపున మినార్ బాహ్య వలయ కళాకృతి పెచ్చులుడిన విషయం పాఠకులకు విదితమే. చారిత్రక కట్టడమైన చార్మినార్ పరిరక్షణ కోసం పాటుపడుతున్నామని రాజేశ్వరి తెలిపారు. ఇప్పటికే పెచ్చులుడిన చోట అర్కియాలజీ ఇంజినీయర్లు పరిశీలించినట్లు తెలిపారు. వారి సూచనలు పరిగణలోకి తీసుకొని కట్టడానికి మరమ్మతులు నిర్వహిస్తామని తెలిపారు.

హరికథలను భవిష్యత్ తరాలకు అందించాలి

హరికథలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజ్ఞా భారతి అధ్యక్షుడు శ్రీనివాస వెంకట్రా ప్రగడ అన్నారు. ఉగాదిని పురస్కరించుకొని సంచలన స్కూల్ డాన్స్ అధ్వర్యంలో వారోత్సవాల్లో భాగంగా ఆరవ రోజు హరికథ గానం కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వెంకట్రా ప్రగడ హాజరై మాట్లాడారు. పద్మ కల్యాణి, శేష సాయి తదితరులు పాల్గొన్నారు.

– కాచిగూడ, ఏప్రిల్ 5

బీసీ డిక్లరేషన్‌ను తక్షణమే అమలు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న వినోద్‌యాదవ్

కాచిగూడ, ఏప్రిల్ 5: కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీని నిలబెట్టుకొని, నిజాయితీని చాటుకోవాలని ఓబీసీ మోర్చా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు సి. వినోద్ యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం చెప్పల్ బజార్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లో కురుమలకు గొర్లు ఇస్తామని, గౌడ సోదరులకు చెట్లు పెంచడానికి గ్రామానికి ఐదు ఎకరాల భూమిని ఇస్తామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి వాగ్దానాలు నీటి మూటలుగా మిగిలిపోయాయని ఆరోపించారు. పధాన కార్యదర్శి అచ్చిని రమేశ్, నాయకులు నర్సింగ్‌రావు, కిషోర్ కుమార్, ప్రకాశ్‌సింగ్, నరేశ్, మధు, రవీందర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థికి శుభాకాంక్షలు

హైదరాబాద్ నగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానం కోసం ఎంఐఎం పార్టీ తరపున అభ్యర్థిగా ప్రకటించిన రియాజుల్ హసన్ అఫండిని శనివారం కార్వాన్ నియోజకవర్గం ఎమ్మెల్యే మహమ్మద్ కౌసర్ మొయినుద్దీన్, నానల్ నగర్ కార్పొరేటర్ నసీరుద్దీన్లు శుభాకాంక్షలు తెలిపారు.

– మెహిదీపట్నం, ఏప్రిల్ 5

కేసీఆర్‌ను కలిసిన ఆశీష్‌కుమార్ యాదవ్

బీఆర్ఎస్ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావును గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆశీశ్‌కుమార్‌యాదవ్ కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.

– అబిడ్స్, ఏప్రిల్ 5

సన్మానం

అబిడ్స్ ఏప్రిల్ 5 : పాతబస్తీ అలియాబాద్ యూపీహెచ్‌సీలో ల్యాబ్ టెక్నీషియన్‌గా విధులు నిర్వహిస్తున్న కటికం రోజా రోగులకు చేస్తున్న సేవలను గుర్తించి ఆమెను సన్మానించనున్నట్లు తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్‌తెలిపారు. ఏప్రిల్ ఏడవ తేదీన ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అలియాబాద్‌లోని ఆసుపత్రిలో ఘనంగా సన్మానించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాతబస్తీ వివిధ రాజకీయ నాయకులు యువజన సంఘాలు, మహిళా సంఘాలు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు రోజాను సత్కరిస్తారని తెలిపారు.

ఓబీసీ మహిళా సెంట్రల్ కమిటీ అధ్యక్షురాలిగా సునీత

మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటాను అమలు చేయాలని ఓబీసీ సెంట్రల్ కమిటీ జాతీయ అధ్యక్షురాలు ఎం.భాగ్యలక్ష్మి అన్నారు. బలహీన వర్గాల మహిళలను నేటి పాలకులు కేవలం ఓటు బ్యాంకు కోసం వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఓబీసీ మహిళా కమిటీ ప్రతినిధులు ప్రమాణ స్వీకారం చేశారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, దానకర్ణ చారీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఓబీసీ మహిళా సెంట్రల్ కమిటీ అధ్యక్షురాలిగా డాక్టర్ పోశం సునీత శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సమావేశంలో యు.చిన్నయ్య, కె.పరమేశ్, రాము, సుజాత, శిరీష, శ్రీనిధి, మట్టా జయంతి తదితరులు పాల్గొన్నారు.

– రవీంద్ర భారతి, ఏప్రిల్ 5

మహిళ లకు ఉగాది పురస్కారాలు ప్రదానం

అయినంపూడి శ్రీలక్ష్మి(కవయిత్రి), సునీత(గాయని), స్వప్న(జర్నలిస్ట్), ఝన్సీ(నటి) పురస్కారాలను అందుకున్నారు. సినీ దర్శకుడు త నికెళ్ల భరణి, దూరదర్శన్ వాఖ్యాత విజయదుర్గ, నృత్య గురువు డాక్టర్ ఎస్.పి భారతి, ప్రముఖ విద్యావేత్త కొడాలి కృష్ణారావు, ఎస్ఎస్‌సీటీయూ వైస్ ఛాన్సలర్ వై.ఎల్ శ్రీనివాస్, యువకళావాహిని అధ్యక్షుడు లంక లక్ష్మీనారాయణ, అక్షజ్ఞ పబ్లికేషన్స్ నిర్వహకులు విద్యా వెంకట్, భ్గిం తదితరులు పాల్గొన్నారు.

తెలుగు భాషలోని మాధుర్యాన్ని భావితరాలకు అందించాలని వక్తలు సూచించారు. అక్షజ్ఞ పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో శనివారం సాయంత్రం పలువురు మహిళలకు విశ్వావసు ఉగాది పురస్కార ప్రదానోత్సవం జరిగింది. మహిళామణులు హిమాన్వి(నర్తకి), కుప్పిలి పద్మ(రచయిత్రి),

– తెలుగుయూనివర్సిటీ, ఏప్రిల్ 5

మహేశ్‌నగర్‌లో మార్కెట్ కమిటీ చైర్మన్ పర్యటన

మార్కెట్‌ను పరిశీలిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేశ్‌ముదిరాజ్, సెక్రటరీ శ్రీనివాస్

అబిడ్స్ ఏప్రిల్ 4 : గుడిమల్కాపూర్ మార్కెట్లో ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలను కల్పించడంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేశ్‌ముదిరాజ్ అన్నారు. మార్కెట్ సెక్రటరీ శ్రీనివాస్, డైరెక్టర్ మునీర్, సిబ్బందితో కలిసి ఆయన మహేశ్ నగర్ కాలనీ, హీరా నగర్ కాలనీ, అల్లూరి సీతారామరాజు నగర్ ప్రాంతాలలో పర్యటించి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్లో రైతులు, వ్యాపారులు, ప్రజలకు అన్ని రకాల వసతులు కల్పించడంతో పాటు వ్యాపారం చేసుకునేందుకు సుహృద్భావ వాతావరణ పరిస్థితులను కల్పిస్తున్నామన్నారు. మార్కెట్ వలన పరిసర ప్రాంతాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరిపి తగిన విధంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. మార్కెట్ బయట చెత్త పేరుకు పోకుండా ఎప్పటికప్పుడు ఎత్తివేసేలా చర్యలు తీసుకోవాలని జీహెచ్‌ఎంసీ అధికారులను కోరినట్లు ఆయన తెలిపారు. తమ కాలనీ పక్కనే గుడిమల్కాపూర్ మార్కెట్ ఉండడంతో అక్కడినుంచి వెలువడుతున్న వాసనతో ఇబ్బందులు పడుతున్నామని మహేశ్‌నగర్ కాలనీ వాసులు చైర్మన్ ముందు వాపోయారు. దీనికి స్పందించిన చైర్మన్ వాసన రాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమం లో డైరెక్టర్లు మునీర్, మధుసూదన్ రెడ్డి, మార్కెట్ సెక్రటరీ శ్రీనివాస నాయక్ పాల్గొన్నారు.

మైనర్స్ డ్రైవింగ్‌పై స్పెషల్ డ్రైవ్

టాటా ఏస్ వాహనం నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డ బాలుడు

మెహదీపట్నం, ఏప్రిల్ 5 : ప్రజలు ట్రాఫిక్ నియమ, నిబంధనలను కచ్చితంగా పాటించాలని గోషామహల్ ట్రాఫిక్ ఏసీపీ ధనలక్ష్మి అన్నారు. శనివారం టోలిచౌకి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ సుధాకర్ ఆధ్వర్యంలో మైనర్స్ డ్రైవింగ్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌ను ఏసీపీ ధనలక్ష్మి పర్యవేక్షించారు. లంగర్ హౌస్ బాపు ఘాట్ సమీపంలో 14 సంవత్సరాల బాలుడు టాటా ఏస్ వాహనం నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డాడు. దీంతో ఆ వాహనాన్ని పోలీసులు సీజ్ చేశారు. మైనర్ డ్రైవింగ్‌కు సంబంధించి స్పెషల్ డ్రైవ్‌ను కఠినంగా నిర్వహిస్తామని ఏసీపీ తెలిపారు. ఎస్సై సమీఉజ్జమ పాల్గొన్నారు.

భార్యా భర్తల గొడవ భర్త ఆత్మహత్య..

కాచిగూడ, ఏప్రిల్ 5: భార్యాభర్తల గొడవలతో భర్త ఆత్మహత్య చేసుకున్న ఘటన కాచిగూడ పరిధిలో జరిగింది.హెడ్ కానిస్టేబుల్ సమ్మయ్య తెలిపిన ప్రకారం.. విద్యానగర్‌కు చెందిన షేక్ ఖాజా(31) క్యాబ్ డ్రైవర్. కొద్ది రోజులుగా భార్యా భర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. దీంతో మనస్తాపం చెందిన ఖాజా శనివారం రాత్రి విద్యానగర్ రైల్వే స్టేషన్ సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు మృతదేహాన్ని ఉస్మానియా దవఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సమ్మయ్య తెలిపారు.

యువతి అదృశ్యం

నేహాబేగం

మెహదీపట్నం, ఏప్రిల్ 5: ఇంట్లో నుంచి బయటికి వెళ్లిన 17 యువతి కనిపించకుండా పోయిన ఘటన హుమాయున్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆగాపురలో నివసించే నేహా బేగం (17) మార్చి 23వ తేదీ సాయంత్రం ఇంట్లో నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. శనివారం తల్లి సమీనా భాను హుమాయున్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తులో ఉంది.

భరతమాత ముద్దుబిడ్డ బాబూ జగ్జీవన్‌రామ్

భరత్‌నగర్‌లో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట/ కాచిగూడ, ఏప్రిల్ 5: సాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని డా. బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని అంబర్‌పేట నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. భరత్‌నగర్ కమిటీ హాల్‌లో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ పాల్గొని బాబూజగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భరతమాత ముద్దుబిడ్డ బాబూ జగ్జీవన్‌రామ్ అని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు సీహెచ్ చంద్రమోహన్, శ్రీరాములుముదిరాజ్, మిర్యాల రవీందర్, టి.రమేశ్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా అదే విధంగా బాగ్‌అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి, గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్ బాబూజగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నల్లకుంట కార్పొరేటర్ వై.అమృత, నాయకులు కె.జె.బాబు, కిశోర్, ప్రశాంత్‌జోషి నివాళులర్పించారు.

జియాగూడ : నవ భారత సంఘం అధ్యక్షుడు మధిర సత్యనారాయణ ఆధ్వర్యంలో డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నపిల్లలకు నోట్ బుక్స్ పంచి పెట్టారు. ఇమంపురా లోని డాక్టర్ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి వాటర్ వర్క్స్ అండ్ సీవరేజీ బోర్డు ఎస్సీ,ఎస్టీ అధ్యక్షుడు జి. లక్ష్మీనారాయణ నివాళులర్పించారు.

తెలుగు యూనివర్సిటీ : నీలోఫర్‌దవాఖానలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు డి. రవీందర్, ప్రధాన కార్యదర్శి ఎస్.ప్రవీణ్‌కుమార్, సభ్యులు జి. శ్రీనివాస్, ఎల్లేశం, డీఎంఈ డాక్టర్ నరేందర్‌కుమార్, దవాఖాన ఆర్ఎంఓలు లాలూ ప్రసాద్ రాథోడ్, జ్యోతి, వైద్యులు వినోద్‌కుమార్, భువనేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

చార్మినార్ : బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు చంద్రయణగుట్టలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉప్పుగూడ సాయిబాబానగర్‌లో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకులు ఆకుల శ్రీనివాస్ నివాళులర్పించారు.

అబిడ్స్ : బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను గీఎన్జీవో హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు విక్రమ్‌కుమార్ ప్రధాన కార్యదర్శి కురాడి శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ ఎం ముజీబ్ హుసేని ముఖ్యఅతిథిగా పాల్గొని జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులర్పించారు.

జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి

నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్

చుడిబజార్‌లో నివాళులర్పిస్తున్న ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్

ఇందిరానగర్‌లో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలలో పాల్గొన్న మంగల్‌హాట్ కార్పొరేటర్ ఎం. శశికళ కృష్ణ

జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విక్రమ్‌కుమార్, కురాడి శ్రీనివాస్ డా.ఎస్.ఎం. హుస్సేని తదితరులు

జియాగూడలో జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకొని చిన్నారులకు నోట్ పుస్తకాలు అందజేస్తున్న జి. లక్ష్మీనారాయణ



జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాగేశ్



బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అంబేడ్కర్ జన్మోత్సవ్ సమితి అధ్యక్షుడు కిషన్‌సింగ్

నీలోఫర్ దవాఖానలో నివాళులర్పిస్తున్న ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు డి. రవీందర్, ప్రధాన కార్యదర్శి ఎస్.ప్రవీణ్‌కుమార్, డీఎంఈ నరేందర్‌కుమార్, ఆర్ ఎంఓలు లాలూప్రసాద్ రాథోడ్, జ్యోతి తదితరులు

లంగర్ హౌస్‌లో జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సిరుగుమల్లె రాజు వస్తాద్. -మెహిదీపట్నం



ఇబ్రహీంబాగ్‌లో నివాళులర్పిస్తున్న వినాయక దయానంద్, హనుమంతరావు పటేల్, రాకేశ్ పటేల్ తదితరులు

వైశ్య హాస్టల్ ట్రస్ట్ బోర్డ్ నూతన కార్యవర్గం

వైశ్య హాస్టల్ ట్రస్ట్ బోర్డ్ నూతన కార్యవర్గాన్ని కాచిగూడ వైశ్య హాస్టల్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా కొత్తూరు జయప్రకాశ్ రామ్, కార్యదర్శిగా కొండ్లె మల్లికార్జున్, కోశాధికారిగా వెంపటి మధును 2025-27 సంవత్సరానికి గాను వైశ్య హాస్టల్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరు పదవిలో రెండేళ్ల పాటు కొనసాగుతారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ జయప్రకాశ్ రామ్ మాట్లాడుతూ సభ్యుల సహకారంతో ట్రస్ట్ బోర్డ్ అభివృద్ధికి తనవంతు బాధ్యతగా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ బోర్డు చైర్మన్, కార్యదర్శి, కోశాధికారని హాస్టల్ సభ్యులు అభినందించి, ఘనంగా సన్మానించారు.

– కాచిగూడ, ఏప్రిల్ 5

తెలంగాణ షెడ్యూల్డ్ కులాల తెగల ప్రగతి సంఘం ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కన్నెరమేశ్ యాదవ్, సునీల్ బిడ్లాన్, అనంతరాజ్, మహేశ్‌కుమార్, వాసు,సంతోష్, బీమ్ రాజ్ పాల్గొన్నారు.

– కాచిగూడ, ఏప్రిల్ 5